RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 19 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 80



2 లో

## ఎంపీ గా నామినేషన్ వేసిన మాగుంట

# ఇరుపార్టీలను వేధిస్తున్న అసంతృప్తులు

## - సరిదిద్దుకునే పనిలో సతమతమవుతున్న నాయకులు

(అగ్ని న్యూస్ ప్రతినిధి, మార్కాపురం)

మార్కాపురం డివిజన్ పరిధిలోని మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లో ఇటు అధికార పార్టీ నేతలు, అటు ప్రతిపక్ష పార్టీ నాయకులు అంతర్గత సమస్యలతో సతమతమవుతున్నారు. పార్టీలో అసంతృప్తితో ఉన్న నాయకులను బుజ్జగించే పనిలో తలమునకలై ఉన్నారు. అధికార వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లో కొందరు నేతలు ఎమ్మెల్యే అభ్యర్థులు మమ్మల్ని సరిగా రిసీవ్ చేసుకోవడం లేదని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇదే తరహా ఇబ్బందులు టీడీపీ నాయకులు ఎదుర్కుంటున్నారు. తమ కన్నా తక్కువ ఓటు బ్యాంకు ఉన్న నాయకులకు పెద్ద పీట వేస్తూ,మమ్మల్ని పట్టించుకోవడం లేదనేది వారి వాదన. ఇదే సాకు చెప్పి వైకాపా నుంచి టీడీపీ లోకి వెళ్ళిన నాయకులు ఉండడం విశేషం. మార్కాపురం నియోజకవర్గ వ్యవహారం చూస్తే పట్టుమని పది మంది కూడా లేని వ్యక్తులు తమని తాము నాయకులు గా ఎక్స్పోజింగ్ చేసుకుంటూ.., మాకు గౌరవం కావాలి, కార్యకర్తలను కాపాడుకునేందుకు డబ్బులు కావాలి అని డిమాండ్ చేస్తున్నారు. ఒకరిద్దరు ఇలాంటి చోటా నాయకులు పార్టీ మారుతాం అని బెదిరిస్తే పెద్దపెద్ద



నాయకులు పోలో మంటూ ఆ చోటా లను కలిసి బతిమాలుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గిద్దలూరు నియోజకవర్గ వ్యవహారం కూడా దాదాపు ఇలాగే ఉంది. స్థానిక నాయకులు, చీటికి మాటికి అలగడం,బడా నేతలు వారిని బతిమాలి ఏదోలా కలుపుకుని పోవడం కనిపిస్తుంది.తెలుగుదేశం పార్టీ లో కూడా కనిపించి కనిపించకుండా ఇలాంటి వ్యవహారాలు జోరుగా సాగుతున్నాయి. ఎమ్మెల్యే అభ్యర్థులు వారికినచ్చచెప్పి సర్దుకుని పోతున్నారు. వైకాపా లోని అసంతృప్తులను, టీడీపీ నాయకులు సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తుంటే, టీడీపీ లో ఉన్న లుకలుకలను వైకాపా నాయకులు సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తం మీద ఈ ౦ండు నియోజకవర్గాల్లో అసంతృప్తి తో ఉన్న నాయకులతో బడా నేతలు ఇబ్బందులు పడుతున్నారు అనేది వాస్తవం. ఎన్నికలకు ఇంకా 20 రోజులు సమయం ఉంది కాబట్టి ఇవన్నీ సర్దుకుంటాయి అని నాయకులు విశ్వసిస్తున్నారు.



## నియోజకవర్గం అంతటా ఫ్యాన్ గాలే



మిగతా 2 లో

## డబుల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్రాభివృద్ధి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల




అగ్ని న్యూస్,మార్కాపురం: డబుల్ ఇంజన్ సర్కారు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాసులు స్పష్టం చేశారు.పట్టణంలోని ప్రెస్ క్లబ్ నందు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు అధ్యక్షతన విలేకరుల

మిగతా 8 లో

## వైసీపీలో చేరిన కంభం యువకులు



అగ్ని న్యూస్, కంభం: కంభం పట్టణంలోని ఇనుగురి సాయి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు గురువారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి సోదరుడు కుందురు కృష్ణ మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీ లో చేరారు.ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కృష్ణ మోహన్ రెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం యువకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా చేయడం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. గిద్దలూరు ఎమ్మెల్యే గా కెపీ నాగార్జున రెడ్డి ని గెలిపిస్తామని పేర్కొన్నారు.

## ఎంపీ గా నామినేషన్ వేసిన మాగుంట

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,ఒంగోలు: ఒంగోలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా మాగుంట కుటుంబం ప్రజా సేవలో ఉందని నాతోపాటు మా తర్వాత తరం మాగుంట రాఘవరెడ్డి తో పాటు కుటుంబ సభ్యులు కూడా ప్రజాసేవలో ఉంటారన్నారు. ఈ క్రమంలో పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు ప్రజలు టిడిపి తెలుగుదేశం పార్లమెంటు అభ్యర్థిగా నాకు , జిల్లాలోని అన్ని తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసిగెలిపించాలని ఆయన ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. నామినేషన్ కార్యక్రమం లో జనసేన జిల్లా అధ్యక్షుడు రియాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శివా రెడ్డి , ఎంపీ మాగుంట తనయుడు రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## నియోజకవర్గం అంతటా ఫ్యాన్ గాలే

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, దోర్నాల:నియోజకవర్గంలో ఏ గ్రామానికి ప్రచారానికి వెళ్లినా జగనన్న పై ఉన్న నమ్మకంతో బ్రహ్మరథం పడుతున్నారని నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాడిపత్రి చంద్రశేఖర్ అన్నారు.దోర్నాల మండలం రామచంద్ర కోట గ్రామంలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రమంతటా జోరుగా ఫ్యాన్ గాలి వీస్తుందన్నారు.దేశ సర్వే సంస్థలు చేపట్టిన అన్నీ సర్వేల్లో ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడం తథ్యమని తాటిపర్తి పేర్కొన్నారు.చంద్రబాబు మాయ మాటలు నమ్మి ప్రజలు గతంలో మోసపోయారని, మళ్లీ బూటకపు హామీలతో అన్నీ జెండాలతో కూటమి కట్టి మళ్ళీ ప్రజలను మోసగించేందుకు వస్తున్నాడని ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరని చంద్రశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకి మేలు చేకూర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. విజ్ఞత గల ప్రజలు విశాల రాష్ట్ర ప్రయోజనాల కోసం మళ్లీ మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేస్తారన్నారు.ఈ సందర్భంగా ఆయన గడప గడపకు తిరుగుతు ఫ్యాన్ గుర్తుకి ఓటు వెయ్యాలి అని, వైఎస్. జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి చెయ్యాలని,ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి ఒక ఓటు,తనకు ఒక ఓటు వేయాలని ఓటర్లను తాటిపర్తి చంద్రశేఖర్ అభ్యర్థించారు.ఆయనతోపాటు మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు అబ్దుల్ మజీద్, రేగుమానుపల్లె సర్పంచ్ పాలగిరి రామాంజనేయరెడ్డి,గ్రామ వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.


# యువతకు పెద్దపీట వేసిన బీజేపీ మ్యానిఫెస్టో

- డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: భారతీయ జనతా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో యువతకు ప్రధాని నరేంద్ర మోదీ వరాల జల్లు కురిపించారని బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. ఈ మేనిఫెస్టో నవ భారత చిత్రపటమని ఆయన అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకోసం నూతన జాతీయ విద్యా విధానం అమల్లోకి తీసుకు రానుందని, దీని ద్వారా యువకులందరికీ నాణ్యమైన విద్య అందించడం, ప్రపంచ స్థాయి క్రీడా సౌకర్యాలు, ఉపాధి వ్యవస్థాపక అవకాశాలను మెరుగు పరచడం జరుగుతుందని డాక్టర్ ఏలూరి స్పష్టం చేశారు. అంతే కాకుండా యువత కోసం దేశీయ స్టార్టప్ లను ప్రోత్సహించడమే కాకుండా పర్యావరణ వ్యవస్థతో సంబంధం కలిగి ఉండే స్టార్టప్ లకు అధిక రాయితీలు ఇచ్చేలా ప్రణాళిక ఉందని తెలిపారు. ఇప్పటికే పదేళ్ల బీజేపీ పాలనలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, హ్యాకథాన్, స్టార్టప్ ఇండియా, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్ వంటి వివిధ పథకాల ద్వారా టాప్ 3 స్టార్టప్ ఎకోసిస్టమ్‌లను అభివృద్ధి చేసిన విషయాన్నీ ఏలూరి వెల్లడించారు. అలాగే దేశంలో ఇంక్యుబేటర్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరింపజేసి వాటిని ఉన్నత విద్యా సంస్థలతో అనుసంధానించడానికి, ఇప్పటికే ఉన్న స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్, స్టార్టప్ క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్‌లను బలోపేతం చెయ్యడానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్టార్టప్ మెంటార్‌లతో బీజేపీ ప్రభుత్వం టై అప్ అయిందని దాంతో స్టార్టప్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తయారీ, మౌలిక సదుపాయాలు, పర్యాటక రంగాల్లో ఉపాధి అవకాశాలను పెంచేందుకు బీజేపీ అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తద్వారా దేశంలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.

# మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలి



అగ్ని న్యూస్,మార్కాపురం: విద్యుత్ సంస్థ లో 20 సంవత్సరాల నుంచి మీటర్ రీడింగ్ తీస్తున్నటువంటి వారికి ఎస్క్రో ద్వారా వేతనాలుచెల్లించాలని అలాగే 10+2 పని దినాలను పెంచాలని మీటర్ రీడర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి నాయకులు జిల్లా కార్యదర్శి షేక్ ఖాసీం, అందే నాసరయ్యలు కోరారు. స్థానిక విద్యుత్ కార్యాలయం లో డి ఈని కలవాడినికి వెళ్ళినప్పుడు డి ఈ లేని కారణంగా సీనియర్ అసిస్టెంట్ ని కలిసి మీటర్ రీడర్స్ యొక్క అర్జీ అలాగే సి ఎం డి ఇచ్చినటువంటి మినిట్స్ కాపీ ని ఇంప్లిమెంట్ చేయమని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో మీటర్ రీడర్స్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు బొప్పరాజు నారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ డి బాషా, టి.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బూచేపల్లిని కలిసిన జడ్పీటిసి ఏరువా



అగ్ని న్యూస్,పెద్దారవీడు: దర్శి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఆయనను పెద్దారవీడు జడ్పీటిసి ఏరువా చలమారెడ్డి , దేవరాజు గట్టు డీలర్ మెట్టు భాస్కర్ రెడ్డి గురువారం కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌమ్యుడు, మంచివాడైన శివ ప్రసాద్ రెడ్డినీ దర్శి నియోజకవర్గ ప్రజలు ఆదరించి మంచి మెజార్టీతో గెలిపిస్తారని ఆకాంక్షించారు.

## నేడు కేపీ నాగార్జున రెడ్డి నామినేషన్




కావున గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాది మందిగా పాల్గొని ఈ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం..

అగ్ని న్యూస, గిద్దలూరు: గిద్దలూరు వైఎసఆర కాంగ్రెస పార్టి ఎమ్మెల్యె అభ్యర్ధి కెపి నాగార్జున రెడ్డి నేటి ఉదయం 10:30 గంటలకు నామినేషన్ దాఖలు చేస్తారని పార్టీ కార్యాలయం వర్గాలు తెలిపాయి. గిద్దలూరు పట్టణ మార్కెట్ యార్డు సమీపంలోని వేంకటేశ్వర స్వామి గుడి వద్ద నుండి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కుందూరు నాగార్జున రెడ్డి గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నగర పంచాయితీ పరిధిలోని కౌన్సిలర్లు, అన్ని వార్డుల ముఖ్య నాయకులు, డైరెక్టర్లు, మండల పార్టీ కన్వీనర్లు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్ లు, గృహ సారదులు, అభిమానులు, పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా గిద్దలూరు వై సీ పీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి కోరారు.

## నాగులుప్పలపాడు మండలంలో వైసీపీ ఖాళీ

- సైకిల్ ఎక్కిన మాజీ వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు పున్నారావు
- పోతవరం, ఓబనపాలెం, టీ అగ్రహారం నుండి భారీగా టిడిపిలో చేరికలు



అగ్ని న్యూస్, ఒంగోలు: గ్రామ గ్రామాన వైఎస్సార్సీపి ఖాళీ అవుతుండగా టిడిపికి నాగులుప్పలపాడు మండలంలో పూర్వవైభవం రానుంది అనేది స్పష్టం అవుతుంది. సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడేకొద్దీ అధికార వైఎస్సార్సీపిని వీడి టిడిపిలోకి అధిక సంఖ్యలో వలసబాట పట్టారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి బీఎన్.విజయ్ కుమార్ కు స్వచ్ఛందంగా గ్రామ గ్రామాన మద్దతు తెలుపుతున్నారు. మండలంలో బలమైన సామాజిక వర్గమైన కమ్మ సోదరులు గత 2019లో వైఎస్సార్సీపి వైపు మొగ్గుచూపటంతో మండలంలో ఆ పార్టీ బలపడింది. తిరిగి 2024 సార్వత్రిక ఎన్నికలు వచ్చే సమయానికి రాజకీయంగా ప్రధాన భూమిక పోషించే ఆ సామాజికవర్గం గ్రామ గ్రామాన వైసీపీని వీడి టిడిపి బాటపట్టారు. మండలంలో వలసలు పెరుగుతున్న సమయంలో గురువారం ఆ పార్టీకి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది పోతవరం మాజీ ఎంపీపీ దివి రంగవల్లి, ఆమె భర్త మాజీ మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు డి వి పున్నారావులతో పాటు 100 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి. ఓబనపాలెం మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు మండవ ప్రసాదు, యూత్ నాయకులు పోలినేని సింగారావు ఆధ్వర్యంలో 100 కుటుంబాలు, టి.అగ్రహారంలో మాజీ ఎంపీటీసీ పొద శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మరో 100 కుటుంబాలు వైఎస్సార్సీపి నుండి టిడిపిలో చేరారు.

## వైసీపీలో చేరిన బోగోలు వార్డ్ మెంబర్ కొండా రమణారెడ్డి





అగ్ని న్యూస్,అర్ధవీడు: మండలంలోని బోగోలు పంచాయతీకి చెందిన వార్డు మెంబర్ కొండా రమణారెడ్డి టిడిపిని వీడారు. మంగళవారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సోదరుడు కుందూరు కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో ఆయన వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి కృష్ణమోహన్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ అర్ధవీడు మండలం లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి మెజారిటీ వచ్చేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# వైసీపీలో చేరిన కంభం పట్టణ ఫ్రూట్ మర్చంట్స్



అగ్ని న్యూస్,కంభం: కంభం పట్టణం లోని జేసీస్ మున్నా, యాసీన్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు గురువారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి సోదరుడు కుందురు కృష్ణ మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీ లో చేరారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కృష్ణ మోహన్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కంభం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి అండగా ఉండి మంచి మెజారిటీ వచ్చేలా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# రాంబాబు విజయం కోసం 6 మంది వాలంటీర్ల రాజీనామా






అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని ఇడుపురు, రాజుపాలెం గ్రామ సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్న 6 మంది గ్రామ వాలంటీర్లు గురువారం స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మండల కార్యాలయానికి వచ్చి ఎంపీడీవో తోట చందన కు మూకుమ్మడిగా రాజీనామా పత్రాలు అందజేశారు. రాజీనామా చేసిన వారిలో మాకం కోటేశ్వరరావు, జమ్మలమూడి అనిలా, దేవరకొండ సన్నీ, చల్లగుంట్ల కాంతమ్మ, దొడ్డ శ్రీకాంత్ రెడ్డి, పిల్లి భారతి లు ఉన్నారు అనంతరం వీరు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య ను కలిసి వైకాపా విజయం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఐ ఎన్ టి ఎస్ ఓ ఫలితాలలో శ్రీ చైతన్య ర్యాంకుల ప్రభంజనం




అగ్ని న్యూస్, మార్కాపురం: ఇంటర్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో రెండో దశలో జరిగిన టాలెంట్ టెస్ట్ పోటీ పరీక్షా ఫలితాల్లో స్థానిక బోడపాడు రోడ్డులో గల శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజయం సాధించారు. ఈ ఫలితాలలో 1,2 స్థానాలలో ఒకరు చొప్పున, 3 స్థానంలో ఇద్దరు, 4 వస్థానంలో ఒకరు, 5 వ స్థానంలో ఐదుగురు ర్యాంకులు సాధించారు. ప్రత్యేక బహుమతులు 4, కన్సోలేషన్ బహుమతులు 36, గోల్డ్ మెడల్ 59 మెరిట్ సర్టిఫికెట్ సాధించారు.సత్తా చాటిన విద్యార్థిని విద్యార్థులను ఏజీఎం అంజయ్య, ఆర్ ఐ సి హెచ్ సురేంద్ర, కోఆర్డినేటర్ మల్లికార్జున, డీన్ సిహెచ్ శ్రీనివాసులు, ఏ ఓ కృష్ణారెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.



## వారం రోజులుగా పేరుకుపోయిన చెత్త... పట్టించుకోని మునిసిపల్ సిబ్బంది

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని శివాలయం తూర్పు గేటు వీధిలో గత వారం రోజులుగా డ్రైనేజీ కాలువలలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది.స్థానిక ప్రజలు మునిసిపల్ సిబ్బందికి తెలియజేసిన ఫలితం లేదని తెలిపారు. కాలువలలో చెత్త పేరుకుపోవడంతో దోమలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి కాలువలను శుభ్రం చేయాలని కోరుకుంటున్నారు.



# ఒలంపియాడ్ లో గురుకుల పాఠశాల విద్యార్థులకు ర్యాంకులు

అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు లో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఒలంపియాడ్ లో ర్యాంకులు సాధించారు. పాఠశాల కు చెందిన విద్యార్థులు మూడు ర్యాంకులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేట్ లెవెల్ ఒలంపియాడ్ ఇంగ్లీష్ లో రాష్ట్రస్థాయిలో ఏడవ తరగతి చదువుతున్న ఎస్ వెంకట అంజి 5వ ర్యాంకు, జిల్లాస్థాయిలో ఐదవ తరగతి చదువుతున్న పి వెంకటరావు, 9వ తరగతి చదువుతున్న టి వెంకట్రావు లు మొదటి, రెండవ ర్యాంకులు పాఠశాలలో చదివే విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు సురేష్, సిబ్బంది అభినందించారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# బిజేపిలోకి చేరికలు



అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బి. విజయరావు, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు దేవరపల్లి శ్రీలక్ష్మి సంయుక్త నేతృత్వంలో ఒంగోలు నగరంలోని బి పద్మ, ఎస్కె పర్వీన్, భాగ్యలక్ష్మి, సుజాత ల కుటుంబాలు బీజేపీలో చేరారు. వీరికి భాగ్యనగరంలోని బీజేపీ ఎన్నికల కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు పీవి శివారెడ్డి, యోగయ్య యాదవ్ లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పివీ శివారెడ్డి మాట్లాడుతూ బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీల కూటమి ధర్మాన్ని పాటిస్తూ కూటమి మేనిఫెస్టో ను ప్రజల ముందుకు తీసుకువెల్లి మన జిల్లాలోని శాసన సభ, పార్లమెంట్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ తో విజయం సాధించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కేంద్రంలోని మోదీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఈ సార్వత్రిక ఎన్నికల్లో 400 పార్లమెంటు సీట్లు సాధించే విధంగా మా పార్టీ కార్యకర్తలు అన్ని విధాలా కృషి చేస్తున్నారని, వానిలో భాగంగా ప్రతి డివిజన్ లో తటస్థులను గుర్తించి పార్టీలోకి ఆహ్వానిస్తూ సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికల్లో విపక్షాలకు ఓట్లు గణనీయంగా తగ్గించే విధంగా ప్రతి కుటుంబాన్ని బిజెపి ఆహ్వానిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు షేక్. ఖలిఫాతుల్లా బాషా, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి బసినేపల్లి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షురాలు జజ్జర కృష్ణవేణి, బీజేపీ నాయకులు సీతారామయ్య, జిల్లా మహిళా మోర్చా జిల్లా ఇంచార్జి తీగల సత్యవతి బెల్లంకొండ కోటేశ్వరరావు, కుంచాల వెంకట శివ, అల్లరి రామయ్య, గుర్రం రంగనాదం, బాలకోటయ్య, శ్రీనివాసులు, ధనిశెట్టి పావని, ధనిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించిన ఎన్డీఏ కూటమి నాయకులు




అగ్ని న్యూస్, గిద్దలూరు: ఎన్డీఏ కూటమి నాయకులు స్థానిక ప్రభుత్వ వైద్యశాల (100 పడకల) ను పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా హాస్పిటల్ పరికరాలు రాక ముందే ప్రభుత్వం హాస్పిటల్ ప్రారంభించడం, రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందాలని ప్రారంభించారని నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల కు పూర్తి స్థాయి లో వైద్య సౌకర్యాలు కల్పించాలని హాస్పిటల్ ముఖ్య అధికారి సూరిబాబు ను కలసి హాస్పిటల్ లో కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి అశోక్ రెడ్డి తమ్ముడు జగన్,గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపి సెట్టి ఉదయ్ శంకర్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,బీజేపీ జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్ కాసులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు యం. రమణ,సీనియర్ బీజేపీ నాయకులు శివపురం రవి పాల్గొనడం జరిగింది.



## మే 5 నుంచి ఇంటి వద్దనే ఓటు
### - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



అగ్ని న్యూస్, ఒంగోలు: మే 5వ తేదీ నుంచి అర్హత ఉన్నవారికి ఇంటి వద్దే ఓటు వేసే అవకాశం కల్పించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేశ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శాతం వికలాంగులకు ఎన్నికల కమిషన్ ఈ అవకాశం కల్పించిందని కలెక్టర్ పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఓటు హక్కు కల్పిస్తామని కలెక్టర్ తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## తర్లుపాడులో ఇంటింటికి మన కందుల



అగ్ని న్యూస్, తర్లుపాడు: ఎన్నికల ప్రచారం లో భాగంగా గురువారం మండల కేంద్రము తర్లుపాడు లో కందుల రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి మన కందుల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని,ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండలం తెలుగుదేశం నాయకులు, తర్లుపాడు గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth
19 శుక్రవారం, మార్చి 2024

# 31 వ వార్డు లో అన్నా ఎన్నికల ప్రచారం







అగ్ని న్యూస్,మార్కాపురం: మున్సిపల్ పరిధిలో 31వ బ్లాక్లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ ప్రేమ అనురాగాలతో పలకరిస్తూ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ నాయకులు,31వ వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నా గెలుపు కోసం కృషి చేస్తాం

## - బ్రాహ్మణ సంఘం నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు విజయం కోసం బ్రాహ్మణ సంఘం కృషి చేస్తుందని సంఘం నాయకులు గోపాలుని హరిహరరావు తెలిపారు. గురువారం పట్టణంలోని అన్నా స్వగృహము నందు మార్కాపురం పట్టణ బ్రాహ్మణ నాయకులు, అన్నా ను కలిసి అభినందనలు తెలియచేశారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందించి వారికి మద్దతు తెలిపినారు. అన్నా రాంబాబు ను కలిసిన వారిలో మార్కాపురం జగద్గురు ఆదిశంకర చార్య బ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు గోపాలుని హరిహరరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమయాజులు హరి ప్రసాద్, మార్కండేయ స్వామి దేవస్థానం ఛైర్మన్ వాలి చెర్ల కేశవ రావు, వెలుగొండ బ్రాహ్మణ సత్రం కోశాధికారి పి.యల్.యన్. వి. నాగరాజు, సహాయ కార్యదర్శి ధూళిపాళ మధు సూదన్ రావు, రిటైర్డ్ మిల్టరీ అసోసియేషన్ కార్యదర్శి వాలిచెర్ల సాయి, కేత గుడిపి శివాలయం సెక్రటరీ ఆమంచి పిచ్చయ్య శాస్త్రి, వేంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ మెంబర్ కే. శ్రీ నివాసరావు చక్కిలం సుబ్రహ్మణ్యం,శశి, వేద పండితులు రవి,మహాదేవయ్య తదితర బ్రాహ్మణ పెద్దలు ఉన్నారు.



## ప్రజలకు మంచి చేసే అన్నా రాంబాబు ను గెలిపించండి



- మార్కాపురం వైఎస్సార్సీపీ అభ్యర్థి అన్నా కోడలు అనూష
- పొదిలి టౌన్ లో 10,11 వార్డుల్లో ప్రచారం చేసిన అనూష
- 22న జరిగే అన్నా నామినేషన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలి

అగ్ని న్యూస్, పొదిలి: ప్రజలకు సేవచేస్తూ,వారి బాగోగులు చూసుకుంటూ అండగా ఉండే తన మామయ్య, మార్కాపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబుని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు కోడలు అన్నా అనూష ప్రచారం నిర్వహించారు. గురువారం పొదిలి టౌన్ లోని 10,11వ వార్డు లోని వైఎస్ఆర్ రెడ్డి నగర్,విరాట్ నగర్ లలో ఇంటి ఇంటికి తిరిగి మామయ్య అన్నా రాంబాబు ని గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా కోడలు అనూష ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసే వారికి అండగా ఉండి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. గత ఇదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు మళ్ళీ చేరాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారములో ఉండాలన్నారు. కావున ప్రజలందరూ జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు మళ్ళీ పొందాలంటే ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈనెల 22న మార్కాపురం లో జరిగే ఎమ్మెల్యే అన్నా రాంబాబు నామినేషన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలనీ ఆమె కోరారు. ముందుగా ఎమ్మెల్యే అన్నా కోడలు అనూషని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో పొదిలి మున్సిపాలిటీ పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్ తోనే

# రాష్ట్రాభివృద్ధి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల**

**మొదటి పేజీ తరువాయి**

సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాసులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సిరసనగండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థి గా బలపరిచిన ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ని నియోజకవర్గంలోగెలిపించుకుంటే నియోజకవర్గం లో గల సమస్యలను డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని అన్నారు. అదేవిధంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ ప్రస్తుత అధికార పార్టీ దురాగతాలకు అడ్డుకట్ట వేయాలంటే ఎన్డీఏను గెలిపించుకోవాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున కూటమి అభ్యర్థులు ఎంపి గా మాగుంట శ్రీనివాసులురెడ్డి ని, మార్కాపురం అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి కి మేము పూర్తిగా మద్దతు ఇస్తూ త్వరలోనే ప్రచారాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని, జిల్లా ఉపాధ్యక్షులు కంభం వెంకటరమణ, గ్రంథే సత్యనారాయణ, కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్,యువ మోర్చా నాయకుడు జీవీ రెడ్డి,బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి ,లీగల్ జిల్లా కన్వీనర్ కడియం రామయ్య యాదవ్ ,గిద్దలూరు అసెంబ్లీ కన్వీనర్ గుమ్మా రాములు యాదవ్ ,ఓబీసీ జిల్లా నాయకులూ జలుకూరి రమేష్ ,సింగరి సత్యనారాయణ ,మండలధ్యక్షులు గాయం లక్ష్మిరెడ్డి ,కిలారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)